

చేబ్రోలులో దీపాల వెలుగులో దర్శనమిస్తున్న మోహన రంగనాథస్వామి

వైభవంగా రంగనాథుని లక్ష దీపోత్సవం



ఖ్యాతి గాంచిన చేబ్రోలులోని మోహన రంగనాథస్వామి దేవస్థానంలో ఆదివారం ధనుర్మాసం సందర్భంగా లక్ష దీపోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది. ధనుర్మాసం సందర్భంగా స్థానిక భక్త బృందం ఆలయ ప్రాంగణంలో శంఖు, చక్రం, నామాలు, స్వస్తిక్, ఓం ఆకారాలలో దీపాలను వెలిగించారు. దీపాల వెలుగులో రంగనాథుడు విశేష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చేబ్రోలు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– చేబ్రోలు













పండుగలా ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలు

- ప్రదర్శనలో దుమ్ములేపుతున్న వృషభరాజాలు
- నేటితో ముగియనున్న జాతీయస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు



బండలాగుడు ప్రదర్శనలో ఉన్న ఎడ్ల జతలు



ఎడ్ల జత యజమానిని సత్కరిస్తున్న మేకతోటి దయాసాగర్, నిర్వాహకుడు శ్రీనివాసరావులు

పెదకాకాని: జాతీయ స్థాయిలో జరుగుతున్న వృషభ రాజాల బండలాగుడు ప్రదర్శనలు పండుగలా కొనసాగుతున్నాయి. చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో రైతు సోదరులు, ప్రేక్షకులు చేరుకుని ఎడ్ల పందేలను తిలకిస్తున్నారు. ఒంగోలు జాతి ఎడ్లు బల ప్రదర్శనలో సత్తా చాటుతున్నాయి. పెదకాకాని మండలంలోని కొప్పురావూరు గ్రామంలో జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలు ఆదివారం 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్ పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎడ్ల పందేల నిర్వాహకుడు, కొప్పురావూరు పీఏసీఎస్ అధ్యక్షుడు తోట శ్రీనివాసరావుతో కలసి ఎడ్ల యజమానులను సత్కరించి మెమెంటో అందజేశారు. పశుపోషకులకు అభినందనలు తెలియజేశారు. 5వ రోజు జూనియర్ విభాగంలో 10 జతలు పాల్గొన్నాయి.

నేటితో ముగియనున్న బండ లాగుడు ప్రదర్శనలు..

పెదకాకాని మండలంలోని కొప్పురావూరు గ్రామ శివార్లలో ఈనెల 27న ప్రారంభమైన జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనలు ఆదివారం 5వ రోజుకు చేరాయి. జూనియర్ విభాగంలో జరిగిన బండలాగుడు ప్రదర్శనల్లో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన డి.రోషన్‌బాబు జత 20 నిమిషాల వ్యవధిలో 2812 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతి, ప్రకాశం జిల్లా, మార్కాపురం మండలం, బోడిచర్ల గ్రామానికి చెందిన తిండి నక్షత్రరెడ్డి ఎడ్ల జత 2,665 అడుగుల దూరంతో ద్వితీయ స్థానంలో, గుంటూరుకు చెందిన సోమిశెట్టి ఆంజనేయులు ఎడ్ల జత 2,630 అడుగుల దూరంతో తృతీయ స్థానంలో నిలిచాయి. ఈ కేటగిరిలో 9వ స్థానం వరకూ నగదు బహుమతులు, మెమెంటో అందజేశారు. జనవరి 1వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సీనియర్ విభాగంలో 15 జతల ఎడ్లు ప్రదర్శనకు సిద్ధంగా ఉన్నాయి. సాయంత్రం విజేతలకు బహుమతులు అందజేయడంతో ఈ ప్రదర్శనలు ముగుస్తాయని నిర్వాహకుడు తోట శ్రీనివాసరావు తెలియజేశారు.

రాష్ట్రాభివృద్ధే జగనన్న లక్ష్యం

- పత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్‌కుమార్
- రెడ్డిపాలెం 48వ డివిజన్‌లో పర్యటన
- పత్తిపాడు మండల వైఎస్సార్‌సీపీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్

గుంటూరు రూరల్: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని పత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం 48వ డివిజన్ రెడ్డిపాలెం గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలోని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. గ్రామ పెద్దలతో మాట్లాడి పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. గ్రామ శివారు కాలనీల్లో తాగు నీటి ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకుని, పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని సచివాలయాలు అధికారుల పనితీరును ఆరా తీశారు. వలంటీర్లు ప్రజలకు అందిస్తున్న సేవలు తదితర వివరాలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సమష్టిగా కృషిచేద్దాం.. జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం

గుంటూరు రూరల్: రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కేవలం జగనన్న ద్వారానే సాధ్యమవుతుందని గడిచిన నాలుగున్నరేళ్లలో ప్రజలు గుర్తించారని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఏటుకూరులోని నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్తిపాడు మండల వైఎస్సార్‌సీపీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేని సంక్షేమ పథకాలు ఇంటివద్దకే అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. చంద్రబాబు అతని దత్తపుత్రుడు మాయ మాటలు చెప్పి గతంలో అధికారం చేపట్టి ప్రజలను ఏవిధంగా మోసం చేశారో గుర్తుచేశారు.

జగనన్న తనను పత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్తగా ఎంపిక చేసి పంపారని ప్రజలు ఆశీర్వాదంతో పత్తిపాడు నియోజకవర్గాన్ని గెలిపించి జగనన్నకు గిఫ్ట్‌గా ఇచ్చేందుకు ప్రతి ఒక్కరం సైనికుల్లా పనిచేద్దామన్నారు. ప్రతి ఒక్కరూ పత్తిపాడు నియోజకవర్గాన్ని గెలిపించుకునేందుకు శక్తి వంచనలేకుండా కృషిచేద్దామని కోరారు. తమ కుటుంబంలో ఒక బిడ్డగా తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు, మండల కన్వీనర్లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

నూతన సంవత్సరంలో నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి ఆనందకర జీవితాన్ని ప్రసాదించాలని పత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ ఆకాంక్షించారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సవంత్సరంలో ప్రతి కుటుంబంలో మంచి జరగాలని ఆకాంక్షించారు.















సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, DTP, MS Office గుంటూరు జిల్లా గ్రామీణ నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం DDUGKY స్కీం ద్వారా 4నెలలు ఉచితశిక్షణ, హాస్టల్ సదుపాయం.9346594659

■ Single Sitting : 10th, 12th, BA, B.Com, B.Sc, MA, MCom, MSc, MBA, BBA, BCA BTECH, DIPLOMA, AGRICULTURE, PHARMACY, NURSING (for drop outs/ Backlogs) from UGC recognised Universities CALL :73383 76874



REAL ESTATE

■ వేగంగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గోర్లవారి పాలెంలో తక్షణమే గృహ నిర్మాణానికి అనువైన Lake Viewతో సుందరమైన CRDA అప్రూవల్ ప్లాట్స్ కలవు. 80% బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ఫోన్: 8827894789

■ Happy New Year గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & జనచైతన్య వెంచర్‌లో ఉన్న ప్లాట్స్ అ/కొ. సం: 9848988831. మీ మన్నెం లతీష్ గౌడ్

FLAT FOR SALE

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డు భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ ఆక్యుపై 3BHK-2400Sft, 2BHK-1150Sft ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకం. 8490960449

■ గుంటూరు, బ్రాడీపేట 3/19, ఓ.కె.టవర్స్ 859 చ॥అ॥ల 2బెడ్రూమ్ ఫ్లాట్ SBI ఈ వేలం ద్వారా అమ్మకానికి కలదు. ఆక్షన్ తేది: 04.01.2024 రిజర్వుధర28లక్షలు. ఫోన్ : 9347544565

■ మంగళగిరి, లక్ష్మీనరసింహకాలనీ, వసంత రెసిడెన్సీ 1790చ॥అ॥ల 3 బెడ్రూమ్ ఫ్లాట్ SBI ఈ-వేలం ద్వారా అమ్మకానికి కలదు. ఆక్షన్ తేది: 04.01.2024,రిజర్వుధర92లక్షలు. 9603061724

LAND FOR SALE

■ తాడేపల్లికి అతి సమీపంలో చిర్రావూరు to మాతళ్ళ (బస్‌రూట్) R&B తారురోడ్డు ఫేసింగ్ గల 2 ఎకరాల 14 సెంట్లు పొలం అమ్మకం. వెంచర్‌కు అనువైనది, డైరెక్ట్ పార్టీస్. ఫోన్: 93948 44524

PLOT FOR SALE

■ సత్తెనపల్లి - పెదకూరపాడు హైవేలో పెదకూరపాడు రైల్వే స్టేషన్‌కు దగ్గరలో ఓపెన్ ప్లాట్లు అతి తక్కువ ధరలో కలవు. మార్కెటింగ్ మిత్రులు కావలెను. సంప్ర॥ 9100162865

■ వేగంగా అభివృద్ధి అవుతున్న సత్తెనపల్లి పట్టణానికి 18.మీ దూరంలో రైల్వే స్టేషన్ దగ్గర హైవే ఫేసింగ్ వెంచర్ నందు 2&3 సెంట్లు ప్లాట్లు అతి తక్కువ ధరలో. 9515042285, 9848110359

■ రాజధాని అమరావతి సమీపంలో తాడికొండ అడ్డరోడ్డు దగ్గర CRDA అనుమతి కలిగిన కొత్త వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర: 9949342563

LEASE/ SALE

■ తెనాలి, బుర్రిపాలెం రోడ్‌లో గుప్తాకాలేజి వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనో ప్రకాష్ మానసిక చికిత్సాలయం మొత్తంగా / విడివిడిగా అమ్మకం/ అద్దెకు. 9440220551, 8500514024

SERVICES

BUSINESS OFFER

■ ప్రతిరోజు అద్భుతమైన ఆదాయం కొరకు. తక్కువపెట్టుబడితో మీపని/ఉద్యోగం/ వ్యాపారం చేసుకుంటూ కూడా ఈ బిజినెస్ చేయవచ్చు. పూర్తి సపోర్ట్ ఇవ్వబడును. ✆ 83175 28192

■ ట్రేడింగ్ సెక్టార్‌లో పెట్టుబడి పెట్టండి వారం వారం మంచి ఆదాయం పొందండి లేదా ట్రేడింగ్ నేర్చుకోండి మంచి ఆదాయం సంపాదించుకోండి. 9398072799

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338

TOURS & TRAVELS

■ మహాశివరాత్రి సందర్భంగా కాశీయాత్ర 05.03.2024. 10 రోజులు నైమిశారణ్యం, అయోధ్య, త్రివేణి సంగమం, సీతామఢి, టికెట్ ఒక్కింటికి 12500/- కాశీలో 3 రోజులు, ST ట్రావెల్స్. 98858 53240



WANTED

■ గుంటూరు నందు హాస్పిటల్ నందు పనిచేయుటకు స్టాఫ్ కావలెను. ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. సంప్ర॥ 0863222939

■ Wanted Computer Operator in Advocate Office at Kannavarithota 5th line Guntur City. Cell: 7981296499

■ సెక్యూరిటీ గార్డ్స్, వార్డు బాయ్స్, ఆయాలు గుంటూరు హాస్పిటల్‌లో పని చేయుటకు కావలెను. మంచిజీతం సంప్ర: 9030330666

■ గుంటూరు Matrix విద్యాసంస్థలో పనిచేయుటకు అనుభవం కలిగిన PRO's Lady Wardens, Tele Callers కావలెను. 9866115387, 6309655468

■ శ్రీలక్ష్మి వెంకటేశ్వర మెడికల్స్ హోల్‌సేల్ షాపు గుంటూరు నందు అనుభవం గల లైన్‌బాయ్స్-3 (బైక్ తప్పనిసరి), ఆఫీస్‌బాయ్స్-2 వెంటనే కావలెను. వాట్సాప్/కాల్: 62817 60880

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926

■ ప్రముఖ కంపెనీలో మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. సంప్ర॥ వాట్సాప్/కాల్ చేయగలరు. 7032856389

■ Wanted B-Pharmacy or D-Pharmacy candidates to work in a pharmacy in guntur city. PCI Certificate Registration mandatory. Conatct: 6300975241

■ గుంటూరు పట్టణము నందు గృహములో పని చేయుటకు వాచ్‌మెన్, పని మనిషి ఒక కుటుంబం మరియు వంట మనిషి, కార్ డ్రైవర్‌గా ఒక కుటుంబం కావలెను. రూములు ఇవ్వబడును. ✆ 8500482999

■ Wanted Primary (II to V) Classes Maths Teachers (Ladies only) must be fluent in English. ✆ 0863-2359755, 9381577542

■ సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. మమత మెడికల్స్ Govt. హాస్పిటల్ వద్ద గుంటూరు. సంప్ర: 9849478518, 9346560016

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. ✆ 82474 50643, 82475 00792

■ గుంటూరులోని ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలో ఆఫీసు మరియు సిస్టమ్ వర్క్ చేయుటకు ఇంటర్ ఉత్తీర్ణత కలిగిన వివాహిత మహిళలు కావలెను. ✆ 90 309 93895

■ డైరెక్ట్ జాయినింగ్ టుబాకో, ఫ్లాస్టిక్, సోప్స్, క్రేన్, సిమెంటు, టెక్స్‌టైల్స్, ట్రాన్స్‌పోర్టర్స్ కంపెనీలలో సూపర్‌వైజర్, స్టోర్ ఇన్‌చార్జిలు, ITI డిప్లమా, Ex.ఆర్మీ కావలెను. జీ. 18-32వేలు, PF, ESI ✆ 9703663479

■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు రాప్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్-20, టెలీకాలర్స్ -30, ప్రాసెసింగ్ మేనేజర్స్-20, బ్రాంచ్ మేనేజర్స్-5, రిక్రూట్మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years (M/F) కావలెను. జీతం : 20k to 30k. భోజన వసతులు కల్పించబడును. ఫోన్ : 93914 51032

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.వసతి+భోజనం జీ.18K.ఫోన్: 9640258899/9640468899.

■ TANMAYEE ఓల్డేజ్ హోమ్, విజయవాడ. మేము నూతనంగా ప్రారంభిస్తున్న హోమ్‌లో పనిచేయుటకు అనుభవం గల ఆడ, మగ వర్కర్లు, వంట మనిషి కా. వ:20-50. 9652423559, 7093911010, 9573000987

■ Speaking professionals for a US tax filing company, seeking talented females for night shifts and offering a competitive $ 12K monthly salary in Guntur, Call us at +916302115910

■ గుంటూరు సిటీలో పనిచేయుటకు అనుభవం కలిగిన సెక్యూరిటీ గార్డ్స్ (Male) కావలెను. వయస్సు : 50 సం॥లు అనర్హత గలవారు సంప్ర : ✆ 80085 45666



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వవలసిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సిరిధాన్యాలను అశ్రద్ధ చేయకండి

డాక్టర్ ఖాదర్‌వలి

గుంటూరు రూరల్: ఆధునిక అలవాట్లకు లోబడి మన సిరిధాన్యాలను అశ్రద్ధ చేయటమే నేటి అనారోగ్యాలకు మూలమని స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్‌వలి తెలిపారు. ఆదివారం వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంట గ్రామంలోని రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిరిధాన్యాలు రైతు శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలు అవసరాలను పక్కన పెట్టి అనుకరణలకు ప్రాధాన్యతనివ్వడానికి బానిసలైపోయారన్నారు. విపరీతంగా ప్లాస్టిక్ వినియోగం, ప్రాసెసింగ్, జంక్ ఫుడ్ విదేశీ ఆహార అలవాట్లను అలవాటు చేసుకోవడంతో పాటు కృత్రిమమైన సౌందర్య సాధనాలు ఉపయోగించడం, విదేశీ వస్తువులను వినియోగిస్తున్నారన్నారు. చిరు ధాన్యాలు పక్కకు నెట్టి ఆధునిక ఆహార అలవాట్లను అలవరచుకుంటున్నారన్నారు. వీటి ఫలితమే నేడు మనలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నామని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్ స్టేట్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డ్ సీఈవో చంద్రశేఖరరావు మాట్లాడుతూ గడచిన వందేళ్లలో మారిన జీవన విధానం, ఆహార ఉత్పత్తి పద్ధతి, తీసుకునే ఆహారంలో చోటు చేసుకున్న మార్పులే ఈ విపత్తుకి కారణమని చెప్పారు. ఈ సమస్యకు సిరిధాన్యాలు, కషాయాలే పరిష్కారమని సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యంపై రైతునేస్తం ఫౌండేషన్‌చేస్తున్న కృషిని అభినందించారు. నాబార్డు డీడీఎం శరత్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ మాధురి, సేంద్రియ రైతులు శివనాగమల్లేశ్వరరావు, శబరినాథ్, తిరుపతిరావు, సూర్యానారాయణ, రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



పేదలందరికీ కార్పొరేట్ వైద్య సేవలు

- పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య
- గొడవర్రులో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

చేబ్రోలు: రాష్ట్రంలోని పేదలందరికీ గ్రామస్థాయిలోనే ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నట్లు పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలు మండలం గొడవర్రు గ్రామంలో ఆదివారం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఎంజీఎన్ఆర్‌సీఎస్, హెల్త్ డిపార్ట్‌మెంట్‌ల నుంచి రూ.17.50లక్షల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో హెల్త్ క్లినిక్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకువచ్చారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గొడవర్రు గ్రామ సచివాలయం పరిధిలో రూ.35 కోట్లు, నియోజకవర్గ పరిధిలో రూ.1600కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పనిచేస్తున్నట్లు తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.జానకిదేవి, ఎంపీటీసీ జి.లక్ష్మీశ్రావణి, తహసీల్దారు కేవీ గోపాలకృష్ణ, డీసీఎంఎస్ డైరెక్టర్ కుర్రా పాములు, చందు సాంబశివరావు, చంద్రశేఖరరెడ్డి, చుక్కా నాగబాబు, కె.కిరణ్‌కుమార్, ఈశ్వరరెడ్డి, వైద్యులు శైలజ, అబ్రహం లింకన్, వీరభద్రయ్య, బొమ్మా రాము, శివయ్య పాల్గొన్నారు.



గొడవర్రులో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



గొడవర్రులో రూ.10లక్షలతో నిర్మించిన సైడ్ డ్రెయిన్ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిలారి

గొడవర్రు, శలపాడుల్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కిలారి

చేబ్రోలు: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలు మండలం గొడవర్రు, శలపాడు గ్రామాల్లో ఆదివారం వివిధ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. మండల పరిధిలోని గొడవర్రు గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన సైడ్ డ్రెయిన్‌కు సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరించి మాట్లాడారు. శలపాడు గ్రామంలో ముస్లిం బరియల్ గ్రౌండ్‌ను ప్రారంభించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం సమీపంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఆయా చోట్ల అధికారులు, స్థానిక పార్టీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు. మండల పరిధిలోని వడ్లమూడి గరువుపాలెం గ్రామానికి చెందిన సచివాలయ కన్వీనర్ కేసాని శ్రీనివాసరావు గుండెపోటుతో ఆదివారం మరణించటంతో ఆయన మృతదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కిలారి వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రహదారిపైకి చేరిన మురుగు

నారాకోడూరు పంచాయతీ అలసత్వం



చేబ్రోలు: పంచాయతీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మురుగునీరు ప్రధాన రహదారి మీదకు చేరటంతో ప్రజలు అవస్థలు పడుతున్న ఘటన చేబ్రోలు మండలం నారాకోడూరులో చోటు చేసుకుంది. నారాకోడూరు సెంటర్ నుంచి గుండవరం వెళ్లే ప్రధాన రహదారి మీదకు మురుగునీరు చేరుతుంది. రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారికి ఇరువైపులా సైడ్ డ్రెయిన్స్ లేకపోవటమే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తుంది. తాత్కాలికంగా జేసీబీతో కచ్చా డ్రెయిన్ తవ్వకం చేపడితే సమస్య పరిష్కారం అవుతుందని, దీనిని నిర్లక్ష్యం చేయటంపై నారాకోడూరు, గుండవరం, గొడవర్రు గ్రామాలకు చెందిన ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై మండలాధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు స్థానికులు తెలిపారు. దీనిపై ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి వైపీఎ ప్రసాద్‌ను సాక్షి వివరణ కోరగా రోడ్డుపై మురుగునీటి తొలగింపు సమస్యను ఆర్అండ్‌బీ అధికారుల సహకారంతో త్వరితగతిన పరిష్కరించనున్నట్లు తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

పెదకాకాని: నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పెదకాకాని సీఐ బండారు సురేష్‌బాబు అన్నారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై తిరుగుతూ అల్లరి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత జాతీయ రహదారిపై కేక్‌లు కట్ చేయడం, స్వీట్లు పంపిణీ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు.